RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 58 | పేజీలు : 4 | ఆదివారం 30 ఆగస్టు 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



### విశాఖలో అంతర్జాతీయ స్థాయి ఆసుపత్రి..

ంపు ఏఐజీకి శంకుస్థాపన చేయనున్న లోకేశ్

విశాఖలో కొలువుదీరనున్న ఏఐజీ ఆసుపత్రి

సోమవారం శంకుస్థాపన చేయనున్న మంత్రి నారా లోకేశ్

రూ.2,000 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు

ప్రత్యక్షంగా, పరోక్షంగా 9,000 మందికి ఉపాధి

వెయ్యి పడకలతో ప్రపంచ స్థాయి వైద్య సేవలు

## మూడు దశాబ్దాల
# నిరీక్షణకు తెర





- రేపు వెలిగొండ పండుగ వద్ద కలుసుకుందాం: సీఎం చంద్రబాబు ట్వీట్
- మార్కాపురంలో కొత్త చరిత్ర ఆవిష్కృతం కాబోతోందన్న సీఎం చంద్రబాబు
- 30 ఏళ్ల వెలిగొండ కలను నిజం చేస్తున్నామన్న ముఖ్యమంత్రి
- నల్లమల కొండల గుండా నల్లమల సాగర్‌లోకి కృష్ణా జలాలు
- తొలి దశలో లక్షలాది మందికి సాగు, తాగునీటి ప్రయోజనం
- రేపు వెలిగొండ పండుగ వద్ద కలుద్దామంటూ ప్రజలకు పిలుపు

**అమరావతి**

మార్కాపురం జిల్లా గడ్డపై సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. మూడు జిల్లాల్లోని లక్షలాది మంది ప్రజల భవిష్యత్తుకు తొలి అడుగు పడనుందని, రేపు కొత్త చరిత్ర ఆవిష్కృతం కాబోతోందని ఆయన తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. కరవు పీడిత ప్రాంత ప్రజలు మూడు దశాబ్దాలుగా కంటున్న వెలిగొండ కల, కృష్ణమ్మ జలాలతో కళ్లముందు నిజం కాబోతోందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. పశ్చిమ ప్రకాశం ప్రజల కష్టాలు తీర్చాలన్న సంకల్పంతో 1996లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు మొదటి దశను పూర్తి చేసి, ప్రారంభించే అవకాశం రావడం తనను భావోద్వేగానికి గురిచేస్తోందని, మనసుకు ఎంతో సంతోషాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వెలిగొండ కేవలం ఒక ప్రాజెక్టు కాదని, కరవుతో పోరాడిన రైతుకు భరోసా అని, ఫ్లోరైడ్ బాధిత కుటుంబాలకు ఆరోగ్య భద్రత అని, వలస వెళ్లిన యువతకు సొంతగడ్డపై భవిష్యత్తును ఇచ్చే ప్రగతి మార్గమని ఆయన అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు మొదటి దశ ద్వారా 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి సురక్షిత తాగునీరు అందుబాటులోకి వస్తుందని చంద్రబాబు వివరించారు. ఈ మహాయజ్ఞం కోసం తమ భూములను, ఇళ్లను, పుట్టి పెరిగిన ఊళ్లను త్యాగం చేసిన 11 గ్రామాల నిర్వాసితులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. నల్లమల కొండలను చీల్చుకుంటూ నల్లమల సాగర్‌లోకి కృష్ణమ్మ జలాలు దూసుకువస్తాయని, ఆ ప్రాంత ప్రజల దశాబ్దాల నీటి కష్టాలను సమూలంగా కడిగేస్తాయని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు.

## చాక్లెట్ల రూపంలో
# గంజాయి..



- గుట్టు రట్టు చేసిన హైదరాబాద్ పోలీసులు..
- హైదరాబాద్‌లో గంజాయి కలకలం రేపుతోంది.
- రోజు ఎక్కడో ఒకచోట గంజాయి పట్టుబడుతుంది
- పోలీసులు ఎంత నిఘా పెట్టినా అక్రమార్కులు ఏదొక రూపంలో గంజాయిని నగరానికి తరలిస్తున్నారు.
- ఈగల్ టీమ్ ప్రత్యేక దృష్టి గంజాయికి అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది
- తాజాగా రెండు ఘటనల్లో గంజాయి స్వాధీనం



## తారుమారైన
# సీన్..

- రష్యాకే పెట్రోల్ ఎగుమతి చేస్తున్న భారత్
- ఉక్రెయిన్ డ్రోన్ దాడులతో రష్యాలో తీవ్రమైన పెట్రోల్ కొరత
- రష్యాకు భారీగా పెట్రోల్ ఎగుమతి చేస్తున్న భారత్
- గత రెండు నెలల్లో సుమారు 10 లక్షల బ్యారెళ్ల సరఫరా
- ఇరాన్ యుద్ధంతో రష్యా నుంచి ముడి చమురు దిగుమతులు పెంచుకున్న భారత్
- దిగుమతులు తగ్గినా భారత్‌కు రష్యానే అతిపెద్ద చమురు సరఫరాదారు

## 1 నుంచి 10వ తరగతి పరీక్షల మూల్యాంకనంలో
# కీలక మార్పులు

- ఇక క్రాస్ వల్యుయేషన్!
- రాష్ట్ర తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో పరీక్షల మూల్యాంకన విధానంలో కీలక మార్పు
- జవాబు పత్రాలను ఇకపై ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు కాకుండా ఇతర స్కూళ్ల టీచర్లతో క్రాస్ వాల్యుయేషన్ చేయించనున్నారు..
- మండల కేంద్రాల్లో ప్రత్యేక వాల్యుయేషన్ సెంటర్లు



**హైదరాబాద్**

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత కచ్చితంగా అంచనా వేసేందుకు రాష్ట్ర విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. పరీక్షల మూల్యాంకనంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంతో పాటు విద్యార్థుల ప్రతిభను నిష్పక్షపాతంగా అంచనా వేయడమే లక్ష్యంగా కొత్త విధానాన్ని అమలు చేయనున్నారు. ఇకపై ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 9వ తరగతి విద్యార్థుల సా–1, సా–2 పరీక్షల జవాబు పత్రాలతో పాటు 10వ తరగతి సా–1 పరీక్షల జవాబు పత్రాలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు మూల్యాంకనం చేయరు. వాటి స్థానంలో ఇతర పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులతో జవాబు పత్రాలను మూల్యాంకనం చేయించనున్నారు. ఈ విధానాన్ని క్రాస్ వాల్యుయేషన్‌గా పిలుస్తారు. దీనివల్ల విద్యార్థుల జవాబు పత్రాల మూల్యాంకనంలో పక్షపాతం లేకుండా మరింత పారదర్శకత తీసుకురావచ్చని విద్యాశాఖ భావిస్తోంది. క్రాస్ వాల్యుయేషన్‌ను సమర్థంగా నిర్వహించేందుకు ప్రతి మండల కేంద్రంలో ప్రత్యేక వాల్యుయేషన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించింది. ఈ కేంద్రాలు మండల విద్యాశాఖాధికారుల (వీజూ) పర్యవేక్షణలో పనిచేయనున్నాయి. ఇతర పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులను ఈ కేంద్రాలకు కేటాయించి జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియను నిర్వహించనున్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను సరిగ్గా గుర్తించేందుకు పరీక్షల ఫలితాలు కీలకం.

## ప్రధాని మోదీకి అత్యున్నత పౌర పురస్కారం ప్రదానం చేసిన ఉజ్బెకిస్థాన్



- 'ఓలియ్ దరాజలీ దోస్తిలిక్' అవార్డును ప్రదానం చేసిన అధ్యక్షుడు మిర్జియోయెవ్
- 30కి పైగా అంతర్జాతీయ అవార్డులు అందుకున్న భారత నేతగా మోదీ రికార్డు
- తాష్కెంట్‌లో ఇరు దేశాల మధ్య ప్రతినిధుల స్థాయి చర్చలు
- ఉజ్బెకిస్థాన్‌లో ప్రత్యేక యోగా సెషన్‌ను వీక్షించిన ప్రధాని

## దేశవ్యాప్తంగా ముగిసిన నీట్ పీజీ-2026 పరీక్ష..



- జైపూర్‌లో కొందరికి మళ్లీ నిర్వహణ
- మొత్తం 2.65 లక్షల మందికి పైగా హాజరైన అభ్యర్థులు
- జైపూర్‌లో విద్యుత్ అంతరాయం... 2,445 మందికి మళ్లీ పరీక్ష
- సెప్టెంబర్ 5న ప్రభావిత విద్యార్థులకు తిరిగి పరీక్ష నిర్వహణ
- భారీ భద్రత, నిఘా మధ్య పరీక్షలు నిర్వహించిన ఎన్‌బీఈఎంఎస్

ఆదివారం 30 ఆగస్టు 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

## చంద్రబాబుకు స్వాగతం పలికిన రాయల్ మురళి.

అనంతపురం ఆగస్టు 30 సీమ వార్త సాయంత్రం.



అనంతపురం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి, మాజీ కాపు కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాయల్ మురళి గణ స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాకు విచ్చేసిన నేపథ్యంలో హెలిపాడ్ వద్ద స్వాగతం పలికేందులో భాగంగా పూల బొకే ను అందజేసి శు భాకాంక్షలు తెలియజేస్తూ స్వాగతం పలికారు.

# అనంతలో చంద్రన్న..!!







### అనంతపురంలో పర్యటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

### నూతన దంపతులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.

### ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికిన... జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు, ఎంపీ.

అనంతపురం ఆగస్టు 30 సీమ వార్త సాయంత్రం.

గుంతకల్లు ఎమ్మెల్యే కుమార్తెకు మరియు ఆర్టీసీ జోనల్ చైర్మన్ కుమారుడుల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి.. వారికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదివారం అనంతపురం జిల్లా కేంద్రంలో పర్యటించారు. నగరంలోని శిల్పారామం వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ నుంచి బళ్లారి రోడ్డులో ఉన్న ఎంవైఆర్ కన్వెన్షన్ హాల్ కు మధ్యాహ్నం 02:59 గంటలకు చేరుకుని.. అక్కడ జరిగిన మాజీ మంత్రి మరియు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుమార్తెకు మరియు ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు కుమారుడుల - మిగతా3లో



























# క్రీడలు అభివృద్ధికి కృషి చేద్దాం..!!



### ....ప్రభాకర్ బాబుకు ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఘన సన్మానం

### .....మచ్చా రామలింగారెడ్డి....రాష్ట్ర అధ్యక్షులు ఏపీ ఒలంపిక్ అసోసియేషన్.

అనంతపురం, ఆగస్టు : 30 సీమ వార్త సాయంత్రం ఇస్తారు

క్రీడలు అభివృద్ధికి అన్ని క్రీడా అసోసియేషన్లు ఐకమత్యంతో కృషి చేయాలని జిల్లాలో ఎంతోమంది ప్రతిభ ఉన్న యువ క్రీడాకారులు ఉన్నారని వారిని గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని క్రీడాభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు వెళ్లాలని ఏపీ ఒలంపిక్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి అన్నారు అనంతపురం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో ఇటీవల ఏపీ లాన్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపికైన ప్రభాకర్ బాబుకు సన్మాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ చౌదరి అధ్యక్షత వహించారు - మిగతా3లో



# పరిటాల రవీంద్ర ఒక చరిత్ర..!!





**.... అయన ఆశయాలు కొనసాగిస్తాం**

**....పరిటాల రవీంద్ర 68వ జయంతి సందర్భంగా పరిటాల సునీత, శ్రీ రామ్**

**....పరిటాల ఘాట్ వద్ద నివాళులర్పించిన సునీత, పరిటాల శ్రీరామ్**

**....భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు**

**....రాష్ట్రంలో పలుచోట్ల జయంతి, సేవా కార్యక్రమాలు**

**రామగిరి ఆగస్టు 30 సీమ వార్త సాయంత్రం.** మాజీ మంత్రి, టీడీపీ నేత పరిటాల రవీంద్ర ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపారని... ఆయన ఆశయాల సాధన కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. అనంతపురం జిల్లాతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పరిటాల రవీంద్ర 68వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. రామగిరి మండలం వెంకటాపురంలోని పరిటాల ఘాట్ వద్ద పెద్ద ఎత్తున జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తమ కుటుంబ సభ్యులతో కలసి పరిటాల ఘాట్ వద్ద నివాళులర్పించారు. అనంతరం వందలాదిగా తరలివచ్చిన అభిమానులు ఘాట్ వద్ద నివాళులర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి రవి ఘాట్ కు నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే సునీత అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాతోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా పరిటాల సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ పరిటాల రవి అంటే ఒక పేరు కాదని అది ఒక చరిత్ర అని అన్నారు. అందుకే ఆయన మరణించి ఇన్నేళ్లు గడిచిన ప్రజలు అదే అభిమానాన్ని చూపిస్తున్నారన్నారు. ఒకప్పుడు అనేక పోరాటాలతో పేదల పక్షాన నిలిచిన పరిటాల రవీంద్ర..మంత్రి అయ్యాక ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారన్నారు. అయితే పేరూరు జలాశయానికి శాశ్వతంగా నీరు అందించాలన్నది ఆయన లక్ష్యమని అది త్వరలోనే నెరవేరుస్తామని పరిటాల సునీత అన్నారు రవి ఆశయ సాధన కోసం శ్రీరామ్ ప్రతినిత్యం పనిచేస్తారని ఆమె స్పష్టం చేశారు. పరిటాల రవికి రాప్తాడు, పెనుకొండ, ధర్మవరం ప్రాంతాలంటే చాలా ఇష్టమని.. ఆయనపై చూపిన ప్రేమే నేటికీ మాపై చూపిస్తున్నారని శ్రీరామ్ అన్నారు. ప్రజలు, అభిమానులు పెట్టుకున్న నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా..



పనిచేస్తామని తెలిపారు.

# గోరంట్ల మండల ఎమ్మార్పీఎస్ కోర్ కమిటీ ఎన్నిక.

## మండల కోర్ కమిటీ కన్వీనర్ గా కే యన్ బాబు ఎన్నిక.




**గోరంట్ల ఆగస్టు 30 సీమ వార్త సాయంత్రం** గోరంట్ల పట్టణంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో గోరంట్ల మండలం నూతన కోర్ కమిటీ ఎన్నికను నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండల కేంద్రం లో ని చౌడప్ప భవన్ లో మాజీ మండల్ కన్వీనర్ పెద్దింటి రమేష్ బాబు ఆధ్వర్యంలో సత్య సాయి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన మండల స్థాయి ఎమ్మార్పీఎస్ ఒ ఎం ఎస్ పి తాత్కాలిక కమిటీలను ఎంఎస్పి రాష్ట్ర మాజీ అధ్యక్షులు బోయపాటి బెనర్జీ మాదిగ, కదిరి ఎమ్మార్పీఎస్ ప్రెసిడెంట్ విశ్వనాథ్ మరియు వెంకటరమణమ్మ, రొద్దం బాబు మరియు రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మధు సూదన్ సూచనల మేరకు సీనియర్ నాయకులు మేకల క్రిస్టప్ప, మందల పల్లి గంగన్న, సైకిల్ నరసింహులు, తప్పేట నారాయణ లు కోర్ కమిటీ గా గోరంట్ల మండల కమిటీలో కే ఎన్ బాబు కన్వీనర్ గా సాకేతు కేశవ, వి గంగాధర్, బావన్న లక్ష్మన్, ఎమ్ సి లక్ష్మీనారాయణ మరియు మునీంద్ర లను నియమించామని ఓబులేసు, ఎస్ వి రమణ, వెంకట నర్సప్ప ఎమ్ ఈ ఎఫ్ సీనియర్ నాయకులు తెలిపిన ఈ కార్యక్రమంలో... సెప్టెంబర్ 9 వ తేదీ వరంగల్ లో జరుగు జాతీయ స్థాయి సమావేశం కు ఈరోజు నుండే ఉద్యమ కార్యాచరణ మొదలెడు తున్నామని గోరంట్ల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేస్తామని బూదిలి లక్ష్మీపతి, వర్ల కొండ సురేష్, ఆంజనేయులు, రామ కృష్ణ, గంగాద్రి,చర్మాల విశ్వనాథ్, ఎమ్ ఈ ఎఫ్ నాయకులు నాగేష్, త్రివిక్రమ్, వినోద్ కుమార్,పీవీ నాగరాజు తెలిపారు

# క్రీడలు అభివృద్ధికి కృషి చేద్దాం..!!

-మొదటిపేజీ తరువాయి



ఈ కార్యక్రమంలో ఏపీ టెన్నిస్అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బాబ్జి ఖాదర్ బాషా, తైక్వాండో అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రెటరీ వెంకటేశులు, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి గువ్వల శ్రీకాంత్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, కుల్లాయి స్వామి,కిషోర్, రఘు, శ్రీనివాసులు, రవి, తిప్పయ్య ,మురళినాగరాజు, రమేష్ రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా సభ్యులు ఖాదర్ భాష, రమేష్, వెంకటకృష్ణ, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మచ్చ రామలింగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో టెన్నిస్ అసోసియేషన్ రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలని, ప్రభాకర్ బాబు నాయకత్వంలో మరిన్ని టోర్నమెంట్లు నిర్వహించి. జిల్లాలో ప్రతిభ ఉన్న టెన్నిస్ క్రీడాకారులను గుర్తించి వారికి అన్ని విధాలుగా అండగా ఉండాలని మచ్చ రామలింగారెడ్డి అన్నారు. ప్రభాకర్ బాబు అనేక సంవత్సరాలుగా అనేక క్రీడా సంఘాల్లో పనిచేసిన అనుభవం ఉన్నదని ఇప్పుడు టెన్నిస్ అసోసియేషన్ మరింత అభివృద్ధి చెందేందుకు ఈ ఎంపిక ఎంతగానో ఉపయోగపడుతుందని మచ్చ రామలింగారెడ్డి అన్నారు.

## అనంత లో చంద్రన్న..!!





-మొదటిపేజీ తరువాయి

వివాహ మహోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశీర్వదించి.. వారికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన వధూవరులు, గుంతకల్లు ఎమ్మెల్యే, ఆర్టీసీ జోనల్ చైర్మన్ కుటుంబ సభ్యులతో రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రూప్ ఫోటో దిగారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి శుభాకాంక్షలు తెలిపి బళ్లారి రోడ్డులో ఉన్న ఎంవైఆర్ కన్వెన్షన్ హాల్ నుంచి మధ్యాహ్నం 03:10 గంటలకు బయలుదేరి నగరంలోని శిల్పారామం వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ కు బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక ఒ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మనూరు జయరాం కుమార్తె వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి



**తాడిపత్రి ఆగస్టు 30 సీమ వార్త సాయంత్రం:** అనంతపురం పట్టణంలోని ఎం వై ఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకకు తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. మాజీ మంత్రి, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుమార్తె మరియు ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు కుమారుని వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు తండ్రీ కొడుకులు ఇరువురు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు కుటుంబ సభ్యులను కలిసి అభినందనలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన... మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి



**డి హిరేహాల్ ఆగష్టు 30 సీమవార్త సాయంకాలం :** రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి డి హిరేహాల్ గ్రామం లోని హనుమంతరెడ్డి కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకకు హాజరైన ఆయన వధూవరులను కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు బోయ వన్నూరస్వామి, జాజరకల్ శ్రీనివాసులు, ఓబులాపురం డీసీఎంసీ మల్లికార్జున, గొల్ల సురేష్, సత్యప్ప, ఖాసింపీర్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## అనాధల మధ్య అరుణ జ్యోతి జన్మదిన వేడుకలు.

### సన్మానించి ఆశీర్వదించిన... మారెమ్మ ఆలయ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దేవి స్వామి.






**ఆమడగూరు ఆగస్టు 30 సీమ వార్త సాయంత్రం.** అనాధల పాలిట ఆపద్బాంధవు అనాధలే జీవితంలో చేసుకుని వారి మధ్యనే నిత్యం జీవనం సాగిస్తూ వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటున్న అనాధల ఆశాజ్యోతి అరుణ జ్యోతి జన్మదిన వేడుకలు అనాధల మధ్య జరగడం విశేషం. సత్య సాయి జిల్లా అమడకూరు మండల కేంద్రం సమీపంలోని గాజులపల్లి వద్ద గల మాతృశ్రీ అనాధ ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆశ్రమ ఆవరణలో అనాధల మధ్య వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా గోరంట్ల పట్టణంలోని గుమ్మయ్య గారి పల్లి వద్దగల అతి పవిత్ర మారెమ్మ ఆలయ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దేవి స్వామి ప్రత్యేకంగా ఆశ్రమానికి వచ్చి అరుణ జ్యోతిని సన్మానించి కేక్ కట్ చేపించి అనాదలకు అండ గా ఇలాగే నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ విజయ్ కుమార్ సైతం ఆమెను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆశ్రమంలోని చిన్నారులకు తన వంతు సాయంగా ఆర్థిక సాయం అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## అస్మిత్ ఎలా ఉన్నావ్..!ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిని ఆత్మీయంగా పలకరించిన సీఎం చంద్రబాబు



**తాడిపత్రి, ఆగస్టు 30 సీమ వార్త సాయంత్రం:** అనంతపురం శిల్పారామం హెలీప్యాడ్ వద్ద ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. హెలీప్యాడ్ కు చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి స్వాగతం పలికేందుకు వచ్చిన తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిని సీఎం ఆత్మీయంగా పలకరించారు. “అస్మిత్ ఎలా ఉన్నావ్” అంటూ భుజంపై చేయి వేసి ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగారు. దీంతో ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యేందుకు అనంతపురం విచ్చేసిన సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మంత్రి పయ్యావుల కేశవ్ తదితరులు ఘన స్వాగతం పలికారు.

## ఆర్య వైశ్య సేవా కమిటీ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం

# నిరంతరం కృషి చేస్తుంది

**పావగడ ఆగస్టు 30 సీమ వార్త సాయంత్రం** ఆర్య వైశ్య సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఆర్య వైశ్య సేవా కమిటీ స్థాపించబడిందని కమిటీ అధ్యక్షులు కె.వి. శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని అగసరకుంటే సమీపంలోని సాయిబాబా ఆలయ అన్నపూర్ణేశ్వరి భవనంలో ఏర్పాటు చేసిన ఆర్య వైశ్య సేవా కమిటీ ప్రథమ వార్షికోత్సవం, ప్రతిభా పురస్కారం మరియు విద్యార్థి వేతనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఒక మంచి పని చేయాలంటే వెయ్యి విఘ్నాలు ఎదురవుతాయి. కమిటీ రిజిస్ట్రేషన్ కు ముందు, తర్వాత కూడా ఈ కమిటీకి సహకరించవద్దని చరవాణి ద్వారా, ఇళ్లకు వెళ్లి ఒత్తిడి తెచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఎవరు ఏం చేసినా ఈ కమిటీ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు కొనసాగుతాయి. ఈ కమిటీలో 80 మంది దాతలు ఉన్నారు, వారి సహకారం ఇలాగే కొనసాగుతుంది, చాలామంది స్వచ్ఛందంగా సహాయం చేయడానికి ముందుకు వచ్చారు" అన్నారు. జ్ఞానబోధిని పాఠశాల కార్యదర్శి కె.ఎస్. అనిల్ కుమార్ మాట్లాడుతూ, "ఆర్య వైశ్య సమాజ విద్యార్థులు విద్యలో మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి వెళ్లాలి. ఈ దిశగా విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రతిభా పురస్కారం వంటి కార్యక్రమాలు ఎక్కువగా జరగాలి" అన్నారు. డా. వి.కె. శివకుమార్ మాట్లాడుతూ, "ప్రతి విద్యార్థి



ఉన్నత స్థాయికి వెళ్లడానికి తల్లిదండ్రుల కృషి చాలా ముఖ్యం. విద్యార్థులు మార్కుల కోసం కాకుండా జ్ఞానార్జన కోసం చదవాలి. జ్ఞానం కంటే గొప్ప సంపద లేదు. జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చినా కుంగిపోకూడదు" అని సూచించారు. కర్ణాటక ఆర్య వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్ మాట్లాడుతూ, "మన దేశం, రాష్ట్రంలో అన్ని రంగాల్లో పావగడకు చెందిన సాధకులు ఉన్నారు. ఆర్య వైశ్యులు నమ్మకానికి కట్టుబడి ఉండేవారు. ఆర్య వైశ్య సేవా కమిటీ నుండి అర్థవంతమైన కార్యక్రమం జరుగుతోంది. నమ్మకానికి, సేవకు మరో పేరు ఆర్య వైశ్యులు" అన్నారు. కార్యక్రమంలో 40 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, 25 మంది విద్యార్థులకు విద్యార్థి వేతనాలు అందించి గౌరవించారు. కార్యక్రమంలో వైద్యులు జయంతి, అజయ్, ప్రజ్వల్, ఉజ్వల్, సి.ఎ.లు సాయి ప్రణీత్, అభిషేక్, ఉపాధ్యక్షులు రామమూర్తి, కార్యదర్శి సతీష్, సహ కార్యదర్శి లక్ష్మి గుండయ్య తదితర డైరెక్టర్లు పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయుడు జయం రాజేష్‌కు స్పోర్ట్స్ ఎక్సెలెన్స్ అవార్డు

**కలెక్టర్ శ్యాం ప్రసాద్ చేతుల మీదుగా స్వీకరణ**



**ఓబులదేవరచెరువు, (ఆగస్టు29)సీమవార్త సాయంత్రం:** తంగేడు గుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యామ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న జయం రాజేష్ కు స్పోర్ట్స్ ఎక్సెలెన్స్ అవార్డు వరించింది. ఆగస్టు 29న క్రీడా దినోత్సవం పురస్కరించుకుని ప్రతి ఏడాది అందించే స్పోర్ట్స్ ఎక్సెలెన్స్ అవార్డుకు జయం రాజేష్ ఎంపికయ్యారు. ఈ అవార్డును కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం క్యాంపు కార్యాలయంలో జయం రాజేష్ అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ..... రాజేష్ కు దుస్సాలువ కప్పి అవార్డు అందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.... విద్యార్థులందరూ క్రీడల పట్ల ఆసక్తి చూపాలన్నారు. ఇందుకు ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి పెంచి...వారు చురుకుగా పాల్గొనేలా చూడాలన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతారు అన్నారు.అవార్డు కార్యక్రమంలో డిఈఓ కిష్టప్ప,రాష్ట్ర ఏజిఎఫ్ సెక్రెటరీ రామకృష్ణ జిల్లా ఎజిఎఫ్ సెక్రటరీలు సుహాసిని, లక్ష్మీనారాయణ, వెంకటేష్,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.రాజేష్ కు ఈ అవార్డు రావడం పట్ల తోటి ఉపాధ్యాయులు, మిత్రులు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## వై. బూదిహాల్ గ్రామంలో ఆలయ భూమి అక్రమ విక్రయం: సెక్షన్ 145 కింద చర్యకు మారన్న డిమాండ్



**బళ్లారి, ఆగస్టు 30 సీమవార్త:** రూపనగుడి హోబ్లీ పరిధిలోని ఎత్తిన బూదిహాల్ గ్రామంలోని సర్వే నంబర్ 55లో ఉన్న 17.01 ఎకరాల భూమి శ్రీ కల్లేశ్వర స్వామి ఆలయానికి చెందినది. ఈ భూమి క్రయవిక్రయాలకి సంబంధించి వివాదం నెలకొన్న నేపథ్యంలో, సిఆర్‌పిసి సెక్షన్ 145 కింద తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మారన్న డిమాండ్ చేశారు. నగరంలోని పత్రికా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆలయానికి సంబంధించిన ఈ భూమిని పూజారి కుటుంబం మొదటి ప్రతివాదికి రూ.48 లక్షలకు విక్రయించిందని ఆరోపించారు. భూమి విక్రయానికి ముందే, దీనికి సంబంధించి 1వ అదనపు సివిల్ కోర్టులో ఓ ఎస్ నం. 233/2015 కింద దావా దాఖలు చేయబడింది. ఆలయానికి చెందిన భూమిని పూజారి గానీ లేదా వారి బంధువులు గానీ విక్రయించకూడదని కోర్టు తీర్పునిచ్చింది. అయితే, కోర్టు నిర్ణయం తెలిసినప్పటికీ ఆ భూమిని విక్రయించారని మారన్న ఆరోపించారు. భూమి విక్రయం తర్వాత, ఆలయంలో పూజలు, పునరుద్ధరణ పనులు మరియు మతపరమైన కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడింది. ఈ నేపథ్యంలో, గ్రామస్తులు మరియు భక్తులు ఓ ఎస్. నం. 348/2021 కింద దావా వేశారని ఆయన తెలిపారు.వివాదాస్పద భూమిలో దున్నడం వంటి ఎటువంటి కార్యకలాపాలు చేపట్టవద్దని సంబంధిత వ్యక్తులను ఆదేశించాలని ఆయన కోరారు. అవసరమైతే, ఆ భూమిని పోలీసుల ఆధీనంలోకి తీసుకుని శాంతిభద్రతలను కాపాడాలని మారన్న డిమాండ్ చేశారు. ఆలయ భూమి నుండి వచ్చే ఆదాయాన్ని ఆలయ ఖాతాలోనే జమ చేసేలా సంబంధిత వ్యక్తులను ఆదేశించాలని ఆయన కోరారు. ఆలయ ఆస్తులను రెవెన్యూ రికార్డులలో ఆలయం పేరుతో మరియు ట్రస్ట్ వివరాలతో నమోదు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కట్టె బసప్ప, శ్రీదేవి ఇతరులు పాల్గొన్నారు.

## జిందాల్ విమానాశ్రయంలో మంత్రి యతీంద్ర సిద్ధరామయ్యకు ఘన స్వాగతం



**బళ్లారి, ఆగస్టు 30 సీమవార్త:** ఆదివారం జిందాల్ విమానాశ్రయానికి చేరుకున్న పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ యతీంద్ర సిద్ధరామయ్యకు కాంగ్రెస్ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికి, సన్మానించారు. ఆదివారం ఉదయం 11 గంటలకు జిందాల్ విమానాశ్రయానికి చేరుకున్న మంత్రిని బళ్లారి లోక్‌సభ సభ్యులు ఈ. తుకారాం, బుడా అధ్యక్షుడు జె.ఎస్. ఆంజనేయులు, బళ్లారి మేయర్ పి. గ్షదెప్ప, మాజీ శాసనమండలి సభ్యులు కె.ఎస్.ఎల్. స్వామి తదితర కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బళ్లారి నగర జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు బోయపాటి విష్ణువర్ధన, నగర జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కె. శ్రీనివాసులు, బళ్లారి మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు కుబేర్, విక్కీ, మల్లేశప్ప, రఘు, ప్రతాప్, సత్యప్ప, కిషోర్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అంజి చేతికి ఆరుదైన బాధ్యత..!!

**కదిరి ఆంజనేయులుకు....బీజేపీ శ్రీ సత్యసాయి జిల్లా మీడియా ఇంచార్జ్‌గా ఎంపిక**



**కదిరి ఆగస్టు 30 సీమ వార్త సాయంత్రం.** భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా మీడియా ఇంచార్జ్‌గా కదిరికి చెందిన డిఎల్ ఆంజనేయులుకు బాధ్యతలు అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన ఆంజనేయులు మాట్లాడుతూ పార్టీ పెద్దలకు, రాష్ట్ర మరియు జిల్లా నాయకులకు, కార్యకర్తలకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. గత 20 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో జిల్లా కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షులుగా వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి మరియు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నా వంతు కృషి చేస్తూ వచ్చాను. ఈ సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో పార్టీ నాకు అప్పగించిన ప్రతి బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాను.ప్రస్తుతం శ్రీ సత్యసాయి జిల్లా బీజేపీ మీడియా ఇంచార్జ్‌గా కొత్త బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ బాధ్యత నాకు రావడానికి సహకరించిన శ్రీ సత్యసాయి జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షులు జి ఎమ్ శేఖర్ స్వామి కి, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ కి, జాతీయ ఆల్ సెల్స్ కోఆర్డినేటర్ విష్ణువర్ధన్ రెడ్డి కి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవానంద్ కి, కదిరి మాజీ శాసనసభ్యుడు ఎంఎస్ పార్థసారథి కి, రోద్దం ఉత్తమ రెడ్డి కి, బుదిలి సుదర్శన్ కి, శ్రీ కుటాగుళ్ల వెంకటేష్ కి, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ హరీ నాయక్ కి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీ హసనాపురం చంటి కి , జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే పార్టీ పెద్దలు, రాష్ట్ర మరియు జిల్లా నాయకులు, బీజేపీ కార్యకర్తలు, మీడియా మిత్రులు, నా మిత్రులు మరియు శ్రేయోభిలాషులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. పార్టీ సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను, బీజేపీ చేపడుతున్న ప్రజా కార్యక్రమాలను మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు నాకు అప్పగించిన బాధ్యతను మరింత సమర్థవంతంగా, నిబద్ధతతో మరియు నిజాయితీతో నిర్వహిస్తానని తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర ఆగస్టు 30 సీమ వార్తల** అనంతపురం జిల్లా కేంద్రం ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుమార్తె విద్యా, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు కుమారుడు శివరాజు వివాహ వేడుకల్లో పాల్గొన్న శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు,



టీటీడీ బోర్డు మెంబర్, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి , పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి , రోళ్ల సింగల్ విండో ప్రెసిడెంట్ దాసిరెడ్డి, పట్టణం అధ్యక్షుడు నాగరాజు. నూతన దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## పాల ప్యాకెట్ కావాలంటూ వచ్చి 10 వేలు చోరీ



**సోమందేపల్లి ఆగస్టు 30 సీమ వార్త సాయంకాలం** మండల కేంద్రంలో పట్టపగలే దొంగలు దుకాణాల్లోకి చోరీలకు పాల్పడుతున్నారు. తండ్రి చరణ్ రాయల్ పెరుగు ప్యాకెట్లను అంగళ్లకు డిలెవరీ ఇవ్వడానికి వెళ్లిన సమయంలో తన కుమారుడు రోహిత్ ను అంగడిలో ఉంచి వెళ్ళాడు ఈ సమయంలో రాయల్ ఎన్ఫీల్డ్ పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు పాల ప్యాకెట్ కావాలంటూ 100 రూపాయలు ఇచ్చి చిల్లర తీసుకుంటాను అంటూ పిల్లలకు మాయమాటలతో మోసం చేశారు. క్యాష్ కౌంటర్ లో నుంచి చిల్లర తీసుకుంటానని చెప్పి సుమారు పదివేల రూపాయల వరకు నగదు చోరీ చేసి పరారయ్యారు. మండలంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద ఉన్న మదర్ డైరీలో సంఘటన చోటుచేసుకుంది. పాల డైరీ నిర్వాహకుడు చరణ్ రాయల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసే చేయగా ఫిర్యాదును అందుకున్న పోలీసులు దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు పాల డైరీ ని సందర్శించి చోరీ జరిగిన విషయాన్ని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. తొందరలోనే దొంగలను పట్టుకొని తగిన న్యాయం చేస్తామని పోలీసులు తెలిపారు.

## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు



**సోమందేపల్లి ఆగస్టు 30 సీమ వార్త సాయంకాలం** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 137 వ "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని ఏ ఆదివారం బీజేపీ నాయకులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు ఎస్.ఆర్. పార్థసారథి రెడ్డి వీక్షించారు. ప్రతి కార్యకర్త స్ఫూర్తిగా తీసుకుని ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా సంకల్పించారు. మాదక ద్రవ్యాల వల్ల నష్టాలు అధికం.. డ్రగ్స్ రహిత దేశంగా భారత్ మారాలి.. డ్రగ్స్‌కు బానిసైతే వ్యక్తికే కాకుండా సమాజానికీ నష్టం.. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టండి.. నషా ముక్త్ యువ హ్యాష్ ట్యాగ్స్ పేరుతో పోస్టులు పెట్టండి.. పీఎం స్వనిధి ద్వారా మహిళా సాధికారత సాధ్యమైంది.. పీఎం స్వనిధి ద్వారా 35 లక్షల మంది మహిళలు లబ్ధి పొందారని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మంజునాథ్,ఎస్.ఆర్. పార్థసారథి రెడ్డి సీనియర్ నాయకులు,మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రజల కోసం ప్రజలతో కలిసి దేశ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసే బీజేపీ కుటుంబమని నాయకులు పేర్కొన్నారు. నాయకత్వం మోదీది.. సంకల్పం కార్యకర్తలది...లక్ష్యం వికసిత భారత్! భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేశారు.

## క్రీడలు అభివృద్ధికి కృషి చేద్దాం..!!

**....ప్రభాకర్ బాబుకు ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఘన సన్మానం**

**.....మచ్చా రామలింగారెడ్డి....రాష్ట్ర అధ్యక్షులు ఏపీ ఒలంపిక్ అసోసియేషన్.**





**అనంతపురం, ఆగస్టు : 30 సీమ వార్త సాయంత్రం ఇస్తారు** క్రీడలు అభివృద్ధికి అన్ని క్రీడా అసోసియేషన్లు ఐకమత్యంతో కృషి చేయాలని జిల్లాలో ఎంతోమంది ప్రతిభ ఉన్న యువ క్రీడాకారులు ఉన్నారని వారిని గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందనిక్రీడాభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు వెళ్లాలని ఏపీ ఒలంపిక్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి అన్నారు అనంతపురం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో ఇటీవల ఏపీ లాన్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపికైన ప్రభాకర్ బాబుకు సన్మాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ చౌదరి అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో ఏపీ టెన్నిస్అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బాబ్జి ఖాదర్ బాషా, త్రైక్వాండో అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రెటరీ వెంకటేశులు, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి గువ్వల శ్రీకాంత్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, కుల్లాయి స్వామి,కిషోర్, రఘు, శ్రీనివాసులు, రవి, తిప్పయ్య ,మురళినాగరాజు, రమేష్ రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా సభ్యులు ఖాదర్ భాష, రమేష్, వెంకటకృష్ణ, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మచ్చ రామలింగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో టెన్నిస్ అసోసియేషన్ రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలని, ప్రభాకర్ బాబు నాయకత్వంలో మరిన్ని టోర్నమెంట్లు నిర్వహించి. జిల్లాలో ప్రతిభ ఉన్న టెన్నిస్ క్రీడాకారులను గుర్తించి వారికి అన్ని విధాలుగా అండగా ఉండాలని మచ్చ రామలింగారెడ్డి అన్నారు. ప్రభాకర్ బాబు అనేక సంవత్సరాలుగా అనేక క్రీడా సంఘాల్లో పనిచేసిన అనుభవం ఉన్నదని ఇప్పుడు టెన్నిస్ అసోసియేషన్ మరింత అభివృద్ధి చెందేందుకు ఈ ఎంపిక ఎంతగానో ఉపయోగపడుతుందని మచ్చ రామలింగారెడ్డి అన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881